కరీంనగర్, నిజామాబాద్ నుంచి డీబీపీ అభ్యర్థుల పోటీ



డీబీపీ అభ్యర్థులకు బీఫారాలు అందజేస్తున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

కవాడిగూడ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ(డీబీపీ) తరఫున కరీంనగర్, నిజామాబాద్ నియోజకవర్గాల నుంచి పోటీ చేసే అభ్యర్థులకు బీఫారాలు అందజేసినట్లు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలిపారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కరీంనగర్ నుంచి మాతంగి హనుమయ్య, నిజామాబాద్ నుంచి గోలి నరేష్ పోటీ చేస్తున్నట్లు ప్రకటించి వారికి బీఫారాలు అందజేశారు. ప్రజలు దళిత బహుజన పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్. రాజు, నక్కా దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజరాజేశ్వరి ఆలయ వార్షికోత్సవం

చిక్కడపల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): బాపునగర్‌లో రాజరాజేశ్వరి దేవాలయ 40వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఉదయం భవానీ శంకర సమేత రాజరాజేశ్వరి దేవికి అభిషేకం, విశేషాలంకరణ, కుంకుమార్చన, మండపారాధనం, కలశస్థాపనం, లక్ష్మీగణపతి హోమం, రుద్రదేవి నవగ్రహాది మండప హోమాలు, గురుపాద పూజ, పసుపు దంపుడు, కొట్నం, భద్రకాళి అమ్మవారి కుంకుర్చాన, మహామంగళహారతి కార్యక్రమాలను ఆలయ అర్చకుడు శివశ్రీ ఆనంద్‌స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ శోభాయాత్ర రూట్‌ను పరిశీలిస్తున్న డీసీపీ అక్షాన్ష్‌యాదవ్, ఏసీపీ రమేష్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ సీతయ్య

హనుమాన్ శోభాయాత్ర మార్గాల పరిశీలన

చిక్కడపల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఇన్‌స్పెక్టర్ సీతయ్య తెలిపారు. ఈనెల 23న శోభాయాత్ర జరగనున్న ఆర్టీసీ క్రాస్‌రోడ్, చిక్కడపల్లి, అశోక్‌నగర్, జవహర్‌నగర్ తదితర ప్రాంతాలను సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాన్ష్‌యాదవ్, చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్ బుధవారం పరిశీలించారు.



విద్యార్థిని తల్లికి చెక్కు అందజేస్తున్న ప్రొఫెసర్ మ్యాడం వెంకట్రావ్

పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కుల పంపిణీ

బర్కత్‌పుర, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను ఆధిరోహించాలని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ ప్రొఫెసర్ మ్యాడం వెంకట్రావ్ అన్నారు. తండ్రి లేని 285 మంది పేద విద్యార్థినీ విద్యార్థులకు మున్నూరుకాపు భవన్‌లో బుధవారం రూ. 11,03,500 విలువగల స్కాలర్‌షిప్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నతస్థాయికి చేరుకుంటారని అన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు ట్రస్టీలు పన్నాల విష్ణువర్ధన్, పిల్లి శ్రీనివాసరావు, ఎ. దేవేందర్, అమరం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పారిపోయిన బాలిక జువెనైల్ హోంకు అప్పగింత

బర్కత్‌పుర, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): కాచిగూడలో బాలిక సదన్ (జువెనైల్ హోం) నుంచి పారిపోయిన బాలకను పోలీసులు పట్టుకొని సదన్ నిర్వాహకులకు అప్పగించారు. పాతబస్తీ మంగళ్‌హాట్‌కు చెందిన హనుమంతు కుమార్తె ప్రియగిరి(17) జువెనైల్ హోం నుంచి పారిపోయిన విషయం విదితమే. బాలిక కామాటిపురలో తల్లిదండ్రుల వద్ద ఉందని తెలుసుకున్న పోలీసులు మంగళవారం రాత్రి ఆమెను అదుపులోకి తీసుకొని బాలిక సదన్ నిర్వాహకులకు అప్పగించామని ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

బర్కత్‌పుర, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. కాచిగూడ రైల్వే స్టేషన్ సమీపంలో 50 ఏళ్ల వయస్సుగల వ్యక్తి బుధవారం పట్టాలు దాటుతుండగా వేగంగా వస్తున్న రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భక్తిని నింపిన 'అంతా రామమయం'

చిక్కడపల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): కమలాకర చారిటబుల్ ట్రస్ట్, శ్రీకమలాకర లలిత కళాభారతి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతా రామమయం సంగీత కార్యక్రమం శ్రోతల్లో భక్తిని నింపింది. త్యాగరాయగానసభలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో సంగీత కళాకారిణి వై. రమాప్రభ ఆధ్వర్యంలో సమ్మోహన స్కూల్ ఫర్ వోకల్ మ్యూజిక్ వారు ఆలపించిన రాముని భక్తిగీతాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆధ్యాత్మికరంగ ప్రముఖులు గిడుగు సీతామహాలక్ష్మి, లలిత, ఈలపాట విద్వాంసులు కొమరవోలు శివప్రసాద్, ఎస్‌బీఐ మాజీ ఏజీఎం త్రినాథరావును సన్మానించారు. సినీ దర్శకుడు గోపాలకృష్ణ, నిర్వాహకులు భారతీ కమలాకర్, శశిబాల, కాంతికృష్ణ, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి మరిన్ని ఎలక్ట్రిక్ నాన్ ఏసీ బస్సులు

- ఈ ఏడాది డిసెంబర్ నాటికి వెయ్యి.
- చర్యలు తీసుకుంటోన్న ఆర్టీసీ అధికారులు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో బస్సుల సంఖ్య పెంచుకోవడమే లక్ష్యంగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల అందుబాటులోకి తెచ్చిన 23 ఎలక్ట్రిక్ నాన్ ఏసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ 80-90 శాతం నమోదవుతోంది. వీటికి ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తుండడంతో అదే తరహాలో విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి 125-150 ఎలక్ట్రిక్ నాన్ ఏసీ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చే దిశగా ఆర్టీసీ ప్రయత్నాలు చేస్తోంది. ఎలక్ట్రిక్ బస్సులకు దేశవ్యాప్తంగా డిమాండ్ ఉండడంతో బస్సుల రాకలో కొంత జాప్యం జరుగుతోందని ఆర్టీసీకి చెందిన ఓ ఉన్నతాధికారి తెలిపారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణంతో ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగింది. అంతకు ముందు సిటీబస్సుల్లో రోజుకు ఐదులక్షల మంది మహిళలు ప్రయాణిస్తే.. మహాలక్ష్మి ఉచిత పథకంతో రోజువారీ మహిళా ప్రయాణికుల సంఖ్య 11 లక్షలకు పెరిగింది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచేందుకు ఉన్న అవకాశాలపై ఆర్టీసీ ప్రత్యేక దృష్టిసారించిందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. 2019కి ముందు గ్రేటర్‌జోన్‌లో 3,800 బస్సులు నడుపుతూ రోజుకు 33 లక్షల మంది ప్రయాణికులకు సేవలందించింది. ప్రస్తుతం 2,661 బస్సులతో రోజుకు 21 లక్షల మంది ప్రయాణికులకు సేవలందిస్తోంది. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 450 ఎలక్ట్రిక్ బస్సులు, మరో 500కు పైగా డీజిల్ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య పెంచుకుంటే డీజిల్ ఖర్చు భారం తగ్గడంతోపాటు ఆదాయం పెరుగుతుందని ఉన్నతాధికారులు చెబుతున్నారు.



కాచిగూడలో జరిగిన సీతారాముల కల్యాణంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని సన్మానిస్తున్న అర్చకుడు, చిత్రంలో కార్పొరేటర్ కన్నె ఉమాదేవి



భోలక్‌పూర్ పద్మశాలి కాలనీలో సీతారాముల కల్యాణంలో ఎమ్మెల్యే ముఠాగోపాల్ తదితరులు



అంబర్‌పేట ఎంసీహెచ్ కాలనీలో జరిగిన కల్యాణంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్



రాంనగర్‌లో జరిగిన రాములోరి కల్యాణంలో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్ తదితరులు

కనులపండువగా రాములోరి కల్యాణం

ముషీరాబాద్/అంబర్‌పేట జోన్ బృందం (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో పలు ఆలయాల్లో బుధవారం సీతారాముల కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. రాములోరి కల్యాణంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, కార్పొరేటర్లు, పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



బాగ్‌అంబర్‌పేట సీతారామాలయంలో జరిగిన కల్యాణంలో మాజీ ఎంపీ హనుమంతరావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్‌యాదవ్ తదితరులు



కవాడిగూడ ఎంసీహెచ్ క్వార్టర్స్‌లో సీతారాముల కల్యాణంలో మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు



బాగ్‌అంబర్‌పేటలో జరిగిన సీతారాముల కల్యాణంలో కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి దంపతులు





బాకారంలో తాళిబొట్టు చూపిస్తున్న అర్చకులు, కల్యాణానికి హాజరైన భక్తులు



రాంనగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన సీతారాముల కల్యాణంలో కార్పొరేటర్ కె. రవిచారి, సంఘం అధ్యక్షుడు వి. సుధాకర్‌గుప్తా తదితరులు



ముషీరాబాద్ బాపూజీనగర్‌లో సీతారాముల కల్యాణంలో కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్



కవాడిగూడ అడ్వకేట్స్ కాలనీ బాలాత్రిపుర సుందరి ఆలయంలో కల్యాణంలో కార్పొరేటర్ రచనశ్రీ తదితరులు



నల్లకుంట నర్సింహబస్తీలో జరిగిన సీతారాముల కల్యాణంలో కార్పొరేటర్ వై.అమృత, బీజేపీ నాయకుడు కె.లక్ష్మణ్‌కుమార్ తదితరులు



గోల్నాక వీరన్నగుట్ట మహా శివాలయ ప్రాంగణంలో కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్ గౌడ్ దంపతులను సన్మానిస్తున్న నిర్వాహకులు



అంబర్‌పేట బుర్జుగల్లీ హనుమాన్ దేవాలయంలో రాములోరి కల్యాణానికి పట్టు వస్త్రాలు తీసుకెళ్తున్న అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు



చిక్కడపల్లి వేంకటేశ్వరాలయంలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న భక్తులు



కాచిగూడ తుల్జాభవన్‌లో జరిగిన సీతారాముల కల్యాణంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ బాలాజీ, ఈవో అంజనరెడ్డి తదితరులు



బాగ్‌లింగంపల్లి షిరిడీ సాయిబాబా ఆలయంలో జరిగిన కల్యాణోత్సవంలో మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, కమిటీ సభ్యులు



ఛే నెంబర్ రామాలయంలో రాములోరి కల్యాణంలో కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సి. రోహిణ్‌రెడ్డి తదితరులు



ముషీరాబాద్ ఇందిరానగర్‌లో కల్యాణం అనంతరం సీతారాముల విగ్రహాలు



బాకారం హనుమాన్ దేవాలయంలో సీతారాముల కల్యాణంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, ఆలయ కమిటీ ప్రతినిధులు



చిక్కడపల్లిలో బాలాజీ భక్త మండలి సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన మజ్జిగ ప్యాకెట్ల పంపిణీని ప్రారంభిస్తున్న టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు పి. సాయిబాబా, మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్

వైభవంగా రాష్ట్ర భ్రత్ మహాయజ్ఞం



మహాయజ్ఞంలో భక్తులు

బర్కత్‌పుర, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): కాచిగూడ చప్పల్‌బజార్‌లో బుధవారం ఆర్యసమాజ్ మందిరం ఇసామియాబజార్ ఆధ్వర్యంలో రాష్ట్ర భ్రత్ మహాయజ్ఞం వైభవంగా నిర్వహించారు. రామరాజ్య స్థాపనే లక్ష్యంతో మహాయజ్ఞం జరిగింది. 250 మంది దంపతులు యజ్ఞంలో పాల్గొన్నారు. సవిత, మైత్రేయి, ధర్మవతుల ఆధ్వర్యంలో మహాయజ్ఞం నిర్వహించారు. యజ్ఞం అనంతరం శ్రీరామనవమి శోభాయాత్ర నిర్వహించారు. ఇసామియాబజార్, చప్పల్‌బజార్, లింగంపల్లి చౌరస్తా, కాచిగూడ చౌరస్తా గుండా ఆర్యసమాజ్‌కు చేరుకుంది. మహాయజ్ఞంలో మహర్షి దయానంద సరస్వతి 200వ జయంతి ఉత్సవాల కేంద్ర కమిటీ సభ్యుడు డాక్టర్ ధర్మతేజ, ఆర్యసమాజ్ అధ్యక్షుడు ధర్మపాల్, విజయ్‌పాల్, అశ్వినియాదవ్, అజయ్‌పాల్, మల్లిక పాల్గొన్నారు.

17 ఎంపీ స్థానాల్లో ధర్మసమాజ్ పార్టీ పోటీ

- 14 మంది అభ్యర్థుల జాబితా విడుదల
- కంటోన్మెంట్ ఉప ఎన్నిక బరిలో నర్సింగ్‌రావు..



అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తున్న డాక్టర్ విశారదన్ మహారాజ్

బర్కత్‌పుర, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో ధర్మసమాజ్ పార్టీ 17 ఎంపీ స్థానాలలో పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ వెల్లడించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో గుండాటి నర్సింగ్‌రావు పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ తమ పార్టీ అభ్యర్థులకు చెప్పుల గుర్తు కేటాయించిందన్నారు. బుధవారం బర్కత్‌పురలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో 14 మంది అభ్యర్థుల తొలి జాబితాను ఆయన ప్రకటించారు. అగ్రవర్ణ పాలకులను చెప్పులతో గ్రామాల నుంచి తరిమికొడతామని ఆయన హెచ్చరించారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకే కోవకు చెందినవని, ఆ పార్టీలను ఓడించేందుకే ఎన్నికల బరిలో దిగుతున్నట్లు తెలిపారు.

భువనగిరి - కొంగరి లింగస్వామి, సికింద్రాబాద్ - రాసాల వినోద్ యాదవ్, చేవెళ్ల - తోట్ల రాఘవేంద్ర ముదిరాజ్, మెదక్ - అన్నెల లక్ష్మణ్, వరంగల్-మేకల సుమన్, హైదరాబాద్-గడ్డం హరీష్‌గౌడ్, నల్లగొండ - తలారి రాంబాబు, మహబూబాబాద్-రవ్వ భద్రమ్మ, మహబూబ్‌నగర్ - గంట్లవెల్లి రాకేష్, మల్కాజ్‌గిరి-బోయిన్ దుర్గాప్రసాద్ యాదవ్, కరీంనగర్ - చిలువేరు శ్రీకాంత్, నిజామాబాద్ - కండెల సుమన్, జహీరాబాద్ - టి. దేవశిఖామణి, ఆదిలాబాద్‌లో - పవార్ కృష్ణ పోటీ చేస్తారని పేర్కొన్నారు. మిగతా నియోజకవర్గాలకు అభ్యర్థులను త్వరలో ప్రకటిస్తామన్నారు. సమావేశంలో ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు దుర్గాప్రసాద్, అన్నెల లక్ష్మణ్, కేడల ప్రసాద్, హరీష్ గౌడ్, రాఘవేంద్ర ముదిరాజ్, వినోద్‌యాదవ్ పాల్గొన్నారు.

కేంద్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తామని

బీజేపీ మేనిఫెస్టోలో చేర్చాలి : ఆర్. కృష్ణయ్య

రాంనగర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం విద్యానగర్‌లో బీసీ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో 72 ప్రభుత్వ శాఖలు, 245 ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని పోరాటం చేస్తున్నా మోదీ ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు.

కేంద్రంలో అధికారంలోకి వస్తే 30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిందని, బీజేపీ ఎందుకు ప్రకటించలేదని ఆయన ప్రశ్నించారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుపై బీజేపీ తమ వైఖరి స్పష్టం చేయాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు జనాభా ప్రాతిపదికన ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించాలని, కేంద్రంలో ఉద్యోగాలలో బీసీలకు 27 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, బీసీ జనగణనపై స్పష్టమైన హామీ ఇవ్వాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న సునీతా మహేందర్‌రెడ్డి; చిత్రంలో మైనంపల్లి తదితరులు

మతం పేరిట రాజకీయాలు సరికాదు

- మల్కాజిగిరి అభివృద్ధికి నాది బాధ్యత
- మైనంపల్లి హనుమంతరావు

మల్కాజిగిరి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మతం పేరిట రాజకీయాలు మంచిది కాదని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన తప్పులను మళ్లీ చేయకుండా కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. అభ్యర్థి పట్నం సునీతారెడ్డితో కలిసి మల్కాజిగిరిలో పార్లమెంట్ కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం భ్రష్టుపట్టిందని, సెక్రటేరియట్, యాదాద్రి దేవాలయం కట్టినంత మాత్రాన దీన్నే అభివృద్ధి అంటారా.. అని ప్రశ్నించారు. ఎంత ఖర్చుపెట్టాం.. ఎంత సంపాదించుకుందాం అన్నరీతిలో ప్రస్తుత రాజకీయాలు ఉన్నాయని, అలాంటి వాటికి కాంగ్రెస్ దూరమన్నారు. మల్కాజిగిరి నుంచి తనను గెలిపిస్తే ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ఎంపీ పరిధిలోకి వచ్చే అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి సునీతారెడ్డి హామీ ఇచ్చారు.

నగరంలో తమిళభవన్

హైదరాబాద్ యునైటెడ్ తమిళ అసోసియేషన్ కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించింది. అసోసియేషన్ ప్రతినిధులు సాయికాంత్, వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం తమిళులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, నగరంలో తమిళభవన్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, కొలను హన్మంతరెడ్డి, వజ్రేష్‌యాదవ్, పరమేశ్వర్‌రెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి, బండి రమేష్, శోభారాణి, జ్యోత్స్నతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాన్ నంబర్ యాడ్ చేయాలంటూ మోసం

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): పాన్‌కార్డు నంబర్ యాడ్ చేయాలంటూ ఆన్‌లైన్‌లో ఓ వ్యక్తి డబ్బును దోచేశారు. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రహ్మత్‌నగర్‌లో నివసిస్తున్న ఎం.రాకేష్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో పనిచేస్తున్నాడు. గత నెల అతడికి ఏపీకేయాప్ వాట్సాప్‌కు వచ్చింది. అది ఓపెన్ చేయగానే పాన్ నంబర్ యాడ్ చేయాలని సూచించింది. రాకేష్ పాన్ నెంబర్ యాడ్ చేయగానే అతడి అకౌంట్ నుంచి రూ. 66,782 డెబిట్ అయ్యాయి. దీంతో సైబర్ పోలీసులను ఆశ్రయించాడు. బుధవారం మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.